# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 13 ఫిబ్రవరి,2024,పేజీలు 5


## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో కృషి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి12,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై అర్జీదారులు అందించిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు.

తరువాయి2లో

## మానవ హక్కులపై అవగాహన సదస్సు

**నిర్మల్ ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్‌లోని టీఎన్జీవో భవనంలో సోమవారం మానవహక్కుల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం పరిరక్షణ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ సాహిల్ ఖాన్, రాష్ట్ర లీగల్ సెల్ ఛైర్మన్ సలీం మాట్లాడుతూ మానవ హక్కులపైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కలిగించారు. అనంతరం పలువురు సభ్యులకు ఐడి కార్డ్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు.



## ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుంది

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా ప్రతినిధి, 12ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా దర్బార్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా నాగోబా ఆలయంలో ఆదిలాబాద్ ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, పిఓ లతో కలిసి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు, మెస్రం వంశీయులు అతిథులకు శాలువాలు, నాగోబా చిత్రపటాలతో సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



తరువాయి 3లో

## ప్రజావాణి దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో



వివిధ సమస్యలపై అర్జీదారులు చేసుకున్న దరఖాస్తుల పరిష్కారం, తిరస్కరణ వివరాలను సంబంధిత అర్జీదారుడికి లిఖితపూర్వకంగా తెలియపరచాలని అన్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్లో ఉన్న వాటి వివరాలను ప్రతిరోజు నివేదిక అందించాలని, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను వారంలోగా పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరు అయిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ ఆర్ డి ఓ సురేష్ తో కలిసి జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు, నాయక్ తహసిల్దార్లతో ప్రజావాణి దరఖాస్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు వస్తున్నాయని, మండల స్థాయిలో ఈ సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని, మండల పరిధిలో లేని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ధరణి సంబంధించి వచ్చే దరఖాస్తులపై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్లో ఉన్న వాటిపై వెంటనే పరిష్కారానికి చొరవ తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణిలో దరఖాస్తులు, ధరణిలో వచ్చే ఐచ్చికాలపై పూర్తిగా విచారణ జరిపి వాస్తవ నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహసిల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 13 ఫిబ్రవరి , 2024

# ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుంది

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

( మొదటి పేజీ తరువాయి )

ఈ సందర్భంగా నిర్వహించిన దర్బార్ లో పాల్గొని మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదివాసి, గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఎంతో చరిత్ర కలిగి అక్షరంలో అగ్రభాగాన ఉన్న ఆదిలాబాదు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు. గిరిజన ఆరాధ్య దైవం, కొంగు బంగారం, ఇలవేల్పు నాగోబా దేవతను భక్తి శ్రద్ధలతో పాటు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఈ జాతర నిర్వహించుకోవడం జరుగుతుందని, ఇదే



స్ఫూర్తితో చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని అన్నారు. ఐటిడిఎ ద్వారా యువతకు వృత్తి నైపుణ్య శిక్షణలు అందించి స్వయం ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గిరిజన ఆవాసాలకు రహదారులు, వంతెనల నిర్మాణం, విద్యా, వైద్యం, వ్యవసాయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా 60 కోట్ల రూపాయల వ్యయంతో నీటి శుద్ధి కేంద్రం పనులకు ఇటీవల శంఖుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యతనిస్తూ సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రర్యాటక ప్రదేశాలను అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. దర్బార్ సందర్భంగా వచ్చిన ప్రజాఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఆదిలాబాదు పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు మాట్లాడుతూ, ఆదివాసి యువత ఉన్నత చదువులు చదివేలా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్యుత్, అటవీ, పోడు పట్టాల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పివిటిజి కుటుంబాలకు పిఎం జన్మన్ పథకం అమలు చేయడం జరుగుతుందని, అర్హులందరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కోరారు.

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి నాగోబా దర్బార్ ను ఆనవాయితీగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. నాగోబా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్య, వైద్యం, గిరిజన అభివృద్ధి, సంక్షేమాన్ని నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉట్నూర్ లో సిహెచ్సి ఆసుపత్రిలో టి-డయాగ్నస్టిక్ హబ్ కేంద్రాన్ని ప్రారంభంచుకోవడం జరిగిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్ మాట్లాడుతూ, జాతర





ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పారిశుద్యం, త్రాగునీరు, విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగకుండా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని తెలిపారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, రహదారులు, త్రాగునీరు, పోడుభూములు సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని అన్నారు. దర్బార్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా స్వాగతోపన్యాసం చేస్తూ, గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు తీసుకుంటున్న వివరాలను ఆమె వివరించారు.



ఎస్పీ గౌస్ అలాం మాట్లాడుతూ, జాతర నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్న పోలీస్ లను నేరుగా సంప్రదించాలని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.

అంతకుముందు వివిధ ఆదివాసీ నాయకులు వారి సమస్యలను విన్నవించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు ఆహ్వానితులను ఎంతగానో అలరించాయి. ఈ దర్బార్లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో కృషి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

( మొదటి పేజీ తరువాయి )

జిల్లాకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. మందమర్రి మండలం అమరవాది గ్రామానికి చెందిన కొక్కుల వీరస్వామి తాను రిజిస్ట్రేషన్ ద్వారా గర్మిళ్ల శివారులో భూమి కొనుగోలు చేశానని, విక్రయ గారు వారసులు తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టులో కేసు నమోదు చేశారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ తాజ్ బాబా తనకు ఒర్రెగడ్డబస్తీ లో ఉన్న షాపు, స్థలం



కెసిఆర్ పార్కు ఏర్పాటులో పోయిందని, మరొకచోట స్థలం కేటాయించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన బాద్రపు కమల తమ కుటుంబ పెద్ద పేరిట కన్నాల శివారులో గల భూమిని విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం నాయకంపేట, ఆనందాపూర్ గ్రామ రైతులు మండలంలోని మెట్పల్లి శివారులో తమ గ్రామాల నుండి రహదారి లేదని, గతంలో ఉండే ఎడ్ల బాటను దున్ని సాగు చేసుకోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రహదారి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని జాఫర్నగర్కు చెందిన ఫరీదాబేగం తాను గత 7 సంవత్సరాలుగా మైనార్టీ గురుకుల పాఠశాల-మంచిర్యాలలో వంట సిబ్బంది పని చేశానని, అనారోగ్య కారణాల వలన ప్రస్తుతం పని చేయలేకపోతున్నానని, తనకు ఏదైనా వసతి గృహం / వైద్య కళాశాలలో స్వీపర్గా పని కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన సముద్రాల సునీల్ తన దరఖాస్తులో సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో జిల్లా చరిత్రను తెలిపే విధంగా మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కాంపెల్లి రజిత తాను ఇంటర్ పూర్తి చేశానని, నిరుపేద దివ్యాంగురాలినని, తన పిల్లల పోషణ కొరకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్కు చెందిన నూన్సావత్ చిరంజీవి తన తండ్రి పేరిట ఉన్న పోడు భూమి పట్టాను ఆయన మరణించినందున తన తల్లి పేరిట మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని పెద్దనపల్లి ప్రాంతానికి చెందిన పెండ్యం వనిత తాము నివాసం ఉన్న ఇంటి ముందు మురుగుకాలువ లీక్ అయి దుర్వాసన రావడం వలన తాము అనారోగ్యానికి గురవుతున్నామని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 12సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని పట్నాపూర్ లో గల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బోథ్ కు చెందిన ప్యూపిల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం విషయ నిపుణులు సదానందం, రమేష్ బాబు, అడెపు నరేష్ లతో పాటు ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు అల్లం సాయి కృష్ణ, రమణ గౌడ్ గొడిసెల లు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు పదోతరగతి పరీక్షలపై విద్యార్థులకు ఉన్న అపోహలు - సందేహాలను నివృత్తి చేశారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి పాటించాల్సిన నియమాలను వివరించారు. పరీక్షలకు ముందున్న సమయాన్ని విద్యార్థులు ఏవిధంగా వినియోగించుకోవాలి, ఎలా చదివితే ఎక్కువ మార్కులు సంపాదించవచ్చు, చదివే సమయంలో తీసుకోవాల్సిన,ఎజాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పరీక్ష హల్ లో పాటించాల్సిన నియమాలను విద్యార్థులకు వివరించారు.



అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మెస్రం రాములు, న్యాయవాది పంద్రం శంకర్, వ్యవసాయ విస్తరణ అధికారి కొట్టూరి శ్యామ్, సొసైటీ సభ్యులు కార్తీక్, అనిల్ మాసం,కుషాల్ రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ మంచిర్యాల జిల్లా శాఖ ఎన్నికలు ఏకగ్రీవం

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థానిక టిఎన్జీవో భవన్లో సోమవారం జరిగిన టీఎన్జీవోస్ మంచిర్యాల జిల్లా శాఖ ఎన్నికలు ఏకగ్రీవం అయినట్టు ఎన్నికల అధికారి సంద అశోక్ వెల్లడించారు. కేంద్ర టీఎన్జీవో యూనియన్ ఎన్నికల శాఖ వారి ఆదేశాల మేరకు ముందస్తుగానే 12 /2/ 2024 రోజున టిఎన్జీవో జిల్లా శాఖ ఎన్నికల నిర్వహించబడతాయని నోటిఫికేషన్ విడుదల చేశారు. ముందస్తు నోటిఫికేషన్ ప్రకారం ఎలక్షన్లో పాల్గొనుటకు నామినేషన్లు కోరగా ప్రస్తుత జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి ప్యానల్ సభ్యులు మాత్రమే నామినేషన్లు వేయడంతో గడియారం శ్రీహరి ప్యానెల్ జిల్లా శాఖ ఎన్నికలలో ఏకగ్రీవంగా విజయం సాధించారని ఎన్నికల అధికారి సంద అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ తమకు రెండవసారి టీఎన్జీవో అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినందుకు జిల్లాలోని నాన్ గెజిటెడ్ ఆఫీసర్ లందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, వారి సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని వెల్లడించారు.ఉద్యోగులందరికీ సర్వీస్ పరమైన సమస్యలన్నిటిని పరిష్కరించడంలో ముందుంటానని, జిల్లాలోని ఆఫీసర్ల అందరిని



కలుపుకొని ముందుకు సాగుతానని వెల్లడించారు. శ్రీపతి బాబురావు,- అసోసియేట్ ప్రెసిడెంట్, కుర్మాచలం శ్రీనివాస్, జాడి రాంకుమార్,తంగళ్ళపల్లి తిరుపతి,కేజీఆ రాణి,- వైస్ ప్రెసిడెంట్ గా, భూమల రామ్మోహన్ -సెక్రెటరీగా, ఆర్ రవికిరణ్,యేసయ్య, సురేందర్, సునీత,- జాయింట్ సెక్రెటరీగా, సతీష్ కుమార్- ట్రెజరీగా,శ్రావణ్ కుమార్- ఆర్గనైజింగ్ సెక్రెటరీగా, ఎండి యూసఫ్- పబ్లిసిటీ సెక్రెటరీ, తిరుమలేష్, మొహమ్మద్ అహ్మద్, కుమారస్వామి, పద్మజా- ఈసీ మెంబర్లగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని ఎన్నికల అధికారి సంద అశోక్ వెల్లడించారు.

# అనుమానాస్పద స్థితిలో ఇద్దరు యువకుల మృతి

**చింతలమానేపల్లి,ఫిబ్రవరి 12 సూర్య మేజర్ న్యూస్ :**

కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపల్లి మండలంలో తుమ్మిడే హరీష్ (22), కంబాల మహేష్ (22) అనే యువకులు మృతి చెందారు. ఇద్దరు యువకుల మృతి మండలంలో కలకలం రేపుతోంది. ఇద్దరు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పట్ల మండలంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండల కేంద్రంలో సమీపంలో గల వ్యవసాయ బావిలో ఇద్దరి యువకుల మృతదేహాలు లభ్యం కావడంతో వారి కుటుంబీకులు కన్నీరు మున్నీరవుతున్నారు. కర్జవెల్లి గ్రామానికి చెందిన తుమ్మిడే హరీష్ (22), చింతలమానేపల్లి మండల కేంద్రానికి చెందిన కంబాల మహేష్(22) అనే యువకులు స్నేహితులు కాగా మృతుడు మహేష్ అన్న కంబాల శ్రీను పెండ్లి ఆదివారం సాయంత్రం కాగా స్నేహితుడు హరీష్ తో కలిసి సాయంత్రం 8.15 ఉండడం, ఆ తర్వాత ఇద్దరి ఫోన్లు స్విచ్ ఆఫ్ రావడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే కౌటాల సీఐ సాధిక్ పాషా, ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో వారి కుటుంబీకులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడు మహేష్ సోదరుడు కంబాల శ్రీను మీడియాతో మాట్లాడుతూ తన తమ్ముడు మహేష్ తో పాటు అతని స్నేహితుడు హరీష్ ని హత్య చేసి బావిలో పడేశారని అనుమానం వ్యక్తం చేస్తూ మీడియాకు కన్నీరు పెట్టుకున్నారు.

## రెండు గ్రామాల్లో విషాదం

ఇద్దరు యువకులు చింతలమానేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ బావిలో అనుమానాస్పదంగా మృతి చెందడం పట్ల చింతలమానేపల్లి మండల కేంద్రంతో పాటు, కర్జవెల్లి గ్రామంలో విషాదం నెలకొంది. విషయం తెలిసిన ఉదయం నుండే రెండు గ్రామాల ప్రజలు మృతదేహాలను చూసేందుకు అక్కడికి వ్యవసాయ బావి వద్దకు మృతుల కుటుంబీకులు, బంధువులు, ఆయా గ్రామాల ప్రజలు బారులు తీరారు.



## భారత రాజ్యాంగము పట్ల అవగాహన లేకనే సామాన్యులపై దుర్ఘటనలు

**ఖానాపూర్ ,12 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

భారత రాజ్యాంగం పట్ల అగ్రకుల పాలకులు ప్రజల్లో అవగాహన కల్పించకనే ఈ దుర్ఘటనలకు కారణమవుతున్నాయని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ అన్నారు. సోమవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో ఇటీవల హత్య కావించబడ్డ శెట్ పెల్లి అలేఖ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన భారత రాజ్యాంగ ఈ దేశ ప్రజలకు నైతిక గ్రంథము, అది శాసనమని అంబేద్కర్ చెప్పిన మాటను గుర్తు చేస్తూ, అంత గొప్ప జీవన విధాన గ్రంథాన్ని అగ్రకుల పాలకులు ప్రజల్లో ప్రచారం చేయక ఇలాంటి దాడులు, సంఘ విద్రోహక కార్యక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు.నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ ఓటు ఏర్పాటు చేసి వెంటనే కఠినమైన శిక్ష వేయడంతో పాటు బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా, ఇంటిలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ధర్మ సమాజ్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. అంతకుముందు అలేఖ్య చిత్రం పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పాటి ప్రచార కమిటీ సభ్యులు అంజయ్య, సుధాకర్, రాజు మహారాజ్, సుధాకర్, భూమేష్, ధర్మ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు హరి ప్రసాద్, ముత్యం పాల్గొన్నారు.

**మాదిగ జాగృతి సంఘం పరామర్శ**

ఇటీవల హత్య చేయబడ్డ శెట్టి పెల్లి అలేఖ్య కుటుంబ సభ్యులను మాదిగ జాగృతి సంఘం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కన్వీనర్



నాతరి రమేష్ పరామర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో మృతురాలి కుటుంబ సభ్యులను వారి స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. మాదిగ కుల సంఘం కుటుంబానికి అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సంఘం నాయకులు షేక్ జాఫర్ అహమద్,అంజయ్య మహారాజ్, రాజు మహారాజ్ తదితరులు ఉన్నారు.

## వ్యాక్సిన్‌లతో ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ

**కడెం,ఫిబ్రవరి 12 సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలంలోని మాసాయిపేట గ్రామములో చిన్నారులకు విటమిన్ ఎ వ్యాక్సిన్ లను వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్న పిల్లలకి తల్లిదండ్రులు తప్పకుండా ఆయా వయస్సులో ఇచ్చే ఇంజక్షన్ లను చిన్నారులకు ఇప్పించాలని కోరారు. తద్వారా వివిధ రోగాల నుండి చిన్నారులను రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ యం లు లక్ష్మీ, నిహారిక, పద్మ, ఆశ వర్కర్లు గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 13 ఫిబ్రవరి , 2024

## కార్మికులను అకారణంగా ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు. ఐ ఎన్ టి యూ సి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్:**


సింగరేణి కార్మికులను అకారణంగా షిఫ్టులను చేంజ్ చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ హెచ్చరించారు. ఎస్.ఆర్.పి వన్ గనిలో జనరల్ మజ్దూర్గా విధులు నిర్వహిస్తున్న కొత్త వెంకటేష్ ఆత్మహత్యాయత్నాన్ని నిరసిస్తూ ఆదివారం ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షుడు జట్టి శంకర్రావు ఆధ్వర్యంలో ఎస్ ఆర్ పి వన్ గని మేనేజర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ విధులను కాసేపు బహిష్కరించి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో సీనియారిటీ తో సంబంధం లేకుండా అకారణంగా బదిలీలను చేస్తున్నారని ఆరోపించారు దీనికి సమాధానం చెప్పాలని ఆయన కోరారు. మేనేజర్ వెంటనే ఎస్ఆర్పి 1, 3, 3 ఏ గ్రూప్ ఏజెంట్ కి సమాచారం అందించడంతో గ్రూప్ ఏజెంట్ వచ్చి నిరసన చేస్తున్న వారికి సమాధానం చెప్పి వారిని నిరసనను విరమింప చేశారు. అనంతరం జనక్ ప్రసాద్ తో పాటు గ్రూప్ ఏజెంట్ మేనేజర్లు ఏరియా జిఎం సంజీవరెడ్డి దగ్గరికి వెళ్లి తమ సమస్యలను తెలియజేశారు. కార్మికుల బదిలీలలో పారదర్శకతను పాటిస్తామని సీనియార్టీ ప్రకారమే బదిలీలు చేపడతామని ఆయన ఐఎన్టీసీ నాయకులకు హామీ ఇచ్చారు దీంతో కార్మికులు ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఈనెల 16 తేదీ నుంచి తలమడుగు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

**తలమడుగు,ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్:**


తలమడుగు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకొని 29,01,02 తేదీలలో మూడు రోజులపాటు జాతర జరుపుకుంటారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర క్రికెట్ టోర్నమెంట్ తలమడుగు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇందులో విజయం సాధించిన వారికి మొదటి బహుమతి పిడుగు సంజీవరెడ్డి రూ.40,000 రెండో బహుమతి తలమడుగు గ్రామ వాస్తవ్యుల తరఫున రూ.30,000 ఇవ్వనున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 16వ తేదీ నుంచి వచ్చే నెల 2 తారీకు వరకు నిర్వహిస్తామని ఓ ప్రకటనలో గ్రామస్తులు తెలిపారు. నిబంధనలు, ఎవరి క్రికెట్ వస్తువులు వారే తెచ్చుకోవాలని, ప్రతి మ్యాచ్లో ఎంపైర్దే తుది నిర్ణయం, సమయానికి రాని యెడల క్రాస్ చేయబడును, ప్రతి మ్యాచ్ కు 10 ఓవర్లు ప్రతి బౌలర్లకు 3 ఓవర్స్ మాత్రమే, మహారాష్ట్ర పట్టణ ప్రాంతం క్రీడాకారులు ఏ గ్రూప్ మరియు గ్రామీణ క్రీడాకారులు బి గ్రూప్ గ విభజించబడును, ఆటలు దెబ్బ తగిలిన ప్రాణహాని కలిగిన వారికి వారే బాధ్యులు అని ఓ ప్రకటనలు పేర్కొన్నారు.



## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం-రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ సుంకెట పోశెట్టి

**భైంసా,ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

భైంసా మండలంలోని మహాగాం గ్రామంలో చిట్యాల ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ సుంకెట పోశెట్టి పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని టాంక్ బండ్ పై ప్రతి స్థాపించి జనగామ జిల్లాకు ఐలమ్మపేరు పెట్టాలని అన్నారు. అదేవిధంగా ఐలమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అంతేకాకుండా ఈ నెల 23న గాడ్గే బాబా జయంతిని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తూ,గాడ్గే బాబాకు భారత రత్న ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ రాకేశ్,చిన్నాన్న,ఎంపీటీసీ పోశెట్టి,భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు,రజక సంఘం నాయకులు లింగన్న,లక్ష్మణ్,చిన్నాన్న,సాయి,గ్రామ పెద్దలు లక్ష్మణ్ చంద్రే,గంగాధర్ శానే,నందు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఓ టు జిఎం కన్వీనర్ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సమీక్ష సమావేశాలు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి సంస్థ సి & ఎండీ బలరాం ఆదేశాలనుసారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించడం జరుగింది, ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మందమర్రి ఏరియాలో ఎస్ఓ టు జిఎం కన్వీనర్ ఏ.రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్కే.పి సిహెచ్పి, ఆర్కే-1 ఎ, ఉద్యోగస్తులకి సి.హెచ్.పిలో, ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్ హెల్త్ డిపార్ట్మెంట్, సివిల్ ఆర్.కే.పి, ల్యాబ్ & రీజినల్ డిపార్ట్మెంట్స్ ఉద్యోగస్తులందరికీ ఏరియా హాస్పిటల్ లో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కంపెనీ యొక్క ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ, ఫైనాన్సు విషయాలను విపులంగా చర్చించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ యొక్క లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరడానికి తమ యొక్క పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, ఏజీఎంఈ అండ్ ఎం నాగరాజు, డీజీఎం ఐఈడి పి రాజన్న, మైత్రేయ బందు డి.వై.పి.ఎం మైత్రేయ బందు, బాలాజీ భగవతి జ డివైజిఎం సిహెచ్పి బాలాజీ భగవతి జ, ఆర్కే-1ఎ గని మేనేర్ జయంత్, ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ ఉష., డాక్టర్ ప్రసన్న సిఎంఓఏఐ అధ్యక్షులు డాక్టర్ ప్రసన్న , ఆర్కే.పీ సివిల్ డివైఎస్ఈ శ్రీధర్,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య ఆరోగ్య శిబిరం

**సోన్, ఫిబ్రవరి 12 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం వైద్య ఆరోగ్య శిబిరాన్ని సోన్ పి హెచ్ సి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనిమియాసే ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాలలో 102 బాలికలకు హెచ్ బి హిమోగ్లోబీన్ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి తగు మాత్రలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తి గత ఆరోగ్యంపై, పరిసరాల పరిశుభ్రత, పౌష్టికాహారం, విటమిన్లు, ఐరన్ గురించి పలు సూచనలు చేశారు. హాస్టల్లో ఉండే విద్యార్థినులు వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని అన్నారు. ఆడపిల్లలు హెచ్ బి శాతం తగ్గకుండా పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సుచరిత, కన్నం నిఖిత,ఏఎన్ఎం అనిత,పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.




## బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే.

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 12: సూర్య మేజన్ న్యూస్**

బెల్లంపల్లి పట్టణంలో స్కై జిమ్ ఆధ్వర్యంలో మార్చి 3 వ తేదీన జరిగే బాడీ బిల్డింగ్ పోటీలకు సంబందించిన పోస్టర్ ను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ విడుదల చేశారు. మిస్టర్ ఐరన్ మ్యాన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా , మిస్టర్ బెల్లంపల్లి పోటీలను స్థానిక నెంబర్ 2 గ్రౌండ్స్ లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బెల్లంపల్లి లో బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందకరమైన విషయమని,స్కై జిమ్ నిర్వాహకులను అభినందించారు.

## బెల్లంపల్లిలో యాదవ్ సంఘం కమ్యూనిటీ హాల్ కు సహకరించండి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన ఓబీసీ చైర్మన్ బండి ప్రభాకర్

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 12 సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాదులోని బంజారాహిల్స్ లో గడ్డం వినోద్ వెంకటస్వామి ఎమ్మెల్యే, బెల్లంపల్లి వారి నివాసంలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ గురించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే సంబంధిత సింగరేణి సిఎండి బలరాం నాయక్ తో ఫోన్లో మాట్లాడి సహకరించడం జరిగింది.పాల్గొన్నవారు గెల్లి రాజలింగు యాదవ్, ముచ్చర్ల మల్లయ్య యాదవ్, ఆవుల కొమురయ్య యాదవ్, బండి ప్రభాకర్ యాదవ్, బండి రాము యాదవ్, బండి లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

సూర్య

మంగళవారం 13 ఫిబ్రవరి , 2024



## నిర్మల్లో బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గం యాత్ర సమావేశం

**నిర్మల్ ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ లోని ఆర్కే కన్వెన్షన్ హాల్లో బీజేపీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ క్లస్టర్, నిజామాబాద్, అదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం యాత్ర సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుగ్యాల ప్రదీప్ హాజరయ్యారు. మూడు నియోజకవర్గాల్లో సమస్యలను పరిష్కరించుకునే విధంగా కృషిచేయాలన్నారు. సింగరేణి, పసుపు బోర్డ్, షుగర్ ఫ్యాక్టరీ అంశాలపై చర్చించారు.

## డీజేఎఫ్. జాతీయ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ జన్మదిన వేడుకలు

**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్.**

డీజేఎఫ్. జాతీయ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ జన్మదిన వేడుకలు సోమవారం సాయంత్రం డీజేఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో విశ్రాంతి భవనంలో అయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. డీజేఎఫ్ నాయకునిగా ఎన్నో పోరాటాలు నిర్వహించారన్నారు. విలేకరుల హక్కుల కోసం నిరంతర పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. డీజేఎఫ్ .మండల అధ్యక్షులు మధు చారి. ఉపాధ్యక్షులు చీకటి తిరుపతి, భానుచందర్, కార్యదర్శి సందీప్ యాదవ్, ప్రధాన సలహా దారు అల్లంపల్లి రమేష్, బోరె రమేష్, కోల సతీష్, సత్యం పండిత్, ఖాదీర్ ఖాన్, అవునూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**నిర్మల్ ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల పట్టణంలోని శాంతినగర్, బంగల్ పేట్,ఆదర్శనగర్ కాలనీలలో సోమవారం పద్మశాలి సంఘంఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాసంఘ సభ్యులు మార్కండేయ మహర్షి ప్రత్యేకపూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందించారు. భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సమయపాలన పాటించని మండల అధికారులు

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణికి 12 అయినా హాజరుకాని మండల అధికారులు ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం అధికారులు పనిచేస్తున్నారని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వేమనపల్లి మండలంలో పనిచేసే అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోవడం లేదు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాభవన్లో సైతం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రజావాణి నిర్వహిస్తున్నారు ప్రతిరోజు సోమవారం జిల్లా మండల స్థాయిలలో ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి ఒకటి గంటల వరకు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకునేందుకు మండలంలో 30 మంది శాఖల అధికారులు ప్రజావాణికి హాజరుకావాల్సి ఉండగా అందులో ఒక్క అధికారి కూడా హాజరు కాకపోవడం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు నేడు వేమనపల్లి మండలంలో 12 గంటలు దాటిన ప్రజావాణికి అధికారులు రాకపోవడంపై ఇటీవల మండల కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్ భగవత్ సంతోష్ ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహించిన సమయపాలన పాటించాలని అధికారులకు సూచించినప్పటికీ మండలంలో పనిచేస్తున్న అన్ని శాఖల మండలాధికారులు కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు ప్రభుత్వ అధికారులు మారుమూల మండలంలో సమయపాలన పాటించనప్పటికీ జిల్లా స్థాయి అధికారులు కూడా వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధపడకపోవడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి ప్రజావాణి కి దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలు అధికారులు లేకపోవడంతో వెన్ను తిరిగి వెళ్లిపోయారు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి నిర్లక్ష్యం గా వివరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం

## ...పాల్గొన్న పార్టీ తాలుకా ఇంచార్జి రావి శ్రీనివాస్

**కాగజ్ నగర్,ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షుడు ఎండి అతహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని, పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీని తీసుకెళ్లి పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు ఎండి రఫీక్, సయ్యద్ నసీమ్, అమ్రోజ్ లు పార్టీ యూత్ పదాధికారి



ఎమ్మాజి సంతోష్ ఆధ్వర్యంలో రావి శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సమ్మె జయప్రదం చేసేందుకు ఏకమైన కార్మిక సంఘాలు.సిఐటియు నాయకులు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్.**

కార్మిక హక్కులకై కార్మిక సంఘాలన్ని ఏకమై బొగ్గు రంగంలోనూ సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఫిబ్రవరి 16న చేస్తున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా బీఎంఎస్ మినహా మిగిలిన సంఘాలైన



సిఐటియుతో బాటు ఏఐటియూసీ, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్ యూనియన్ లు ఐక్యమై హక్కుల సాధనకై సింగరేణిలో సమ్మె విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కార్మికులను కోరారు. సోమవారం కేకే5 గనిపై నిర్వహించిన సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ నాగరాజ్ గోపాల్ మాట్లాడుతూ సమ్మె నోటీసు ఇచ్చినప్పుడు యాజమాన్యం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల సమ్మె పెట్టాలంటూ మైకు వేయడం సరికాదని, సింగరేణి వ్యాప్తంగా లేబర్ కమిషనర్ ఇప్పటికీ గుర్తింపు పత్రం ఇవ్వనందున గుర్తింపు సంఘాల సభలకు అనుమతుంటుందని మైక్ సెట్ వేయడం మానుకోవాలని సమ్మె నోటీసు ఇచ్చినప్పుడు సమ్మె ఎందుకు చేస్తున్నామో కార్మికులకు చెప్పడానికి అవకాశం ఉన్నదని ఈ విషయం యాజమాన్యం తెలుసుకోవాలని సూచించారు. కోల్ ఇండియా, సింగరేణిలో సమ్మె కోసం సమ్మె నోటీసు ఇవ్వడానికి ముందుకు వచ్చిన సంఘాలు సింగరేణిలో మాత్రం కార్మికుల వద్దకు వచ్చి ప్రచారం చేయకుండా కొన్ని సంఘాలు ఏరియాలో తమ కార్యాలయాల్లో మాత్రమే సమ్మె ప్రచారం చేస్తున్న తీరును కార్మికులు గమనించాలని కోరారు. కార్మిక వర్గం హక్కులను కాపాడాలనే ప్రేమ ఏమాత్రం ఉన్న గెలిచిన సంఘాలు బాధ్యత తీసుకొని కార్మిక వర్గానికి సమ్మె చేస్తున్న అంశాలపై కార్మికులకు గనులపై సమావేశాల ద్వారా అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్లలో కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నారని కోల్ ఇండియాలో నడుస్తున్న బావులను వేలం పాటలు పెట్టినట్లు సింగరేణిలోనూ వేలం వేసే అవకాశం ఉన్నదని, భవిష్యత్తులో సీఎంపిఎఫ్ రికవరిను 12శాతం నుండి 10శాతంకు తగ్గించే అవకాశం ఉన్నదని, పని గంటలు పెంచేలా చట్టాలు మారుస్తున్నారని, చివరకు సమ్మె చేసే కొని సైతం కాలరాసే విధంగా చట్టబద్ధతలేని కోడులను రూపొందిస్తున్నారని, తాజాగా కార్మికులకు ఆదాయపన్ను స్లాబులలో మార్పులు చేయకుండా కార్పొరేట్లకు తక్కువ టాక్స్ వేసేలా స్లాబులు మార్చిన కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా కార్మిక వర్గం మొత్తం 16న జరిగే సమ్మెలో అన్ని జాతీయ సంఘాలతో పాటు ప్రాంతీయ సంఘమైన టీబీజీకేఎస్ సైతం భాగస్వామ్యమై గనులపై ప్రచారం చేసి సమ్మెతో కార్మిక వర్గం శక్తిని యాజమాన్యాలకు ప్రభుత్వాలకు చూపెట్టాలని కార్మికులను కోరారు. అనంతరం గని మొత్తం కరపత్రాలు పంచుతూ కార్మికుల వద్దకు వెళ్లి సమ్మె చేయమని కార్మికులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకట స్వామి, అల్లి.రాజేందర్, అసిస్టెంట్ కార్యదర్శి మహమ్మద్. ఆరిఫ్, ఆర్గనైజర్ భేతి భరత్ లు పాల్గొన్నారు.

## ముగిసిన ఫుట్ బాల్ టోర్నమెంట్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్.**

ఏఆర్ డీఎస్పీ శశిధర్ జ్ఞాపకార్థం మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ ఫైనల్ పోటీలు ఆదివారం ముగిశాయి. మంచిర్యాల అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి హాజరై మొదటి విజేత జట్టుకు ఇరవైవేలు, రెండవ విజేతకు పదివేలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సీఐ కిషన్, అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఎండీ పిల్లి రవి, ఆర్కేపీ ఎస్సై రాజశేఖర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్, కాంగ్రెస్ నాయకులు, ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ పెన్షన్స్ లో దివ్యంగులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పోస్ట్ ఆఫీసులో పెన్షన్లు మొదలైన వెంటనే దివ్యాంగులకు పెన్షన్ తీసుకోవడానికి లోపలికి వెళ్లడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది కావున ఆరు బయట ఒక ప్రత్యేక కౌంటర్ పెట్టి దివ్యాంగుల కోసం ఒక పెన్షన్ మిషన్ కేటాయించి పెన్షన్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలి అని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పి.రవి, పట్టణ అధ్యక్షుడు మారపెల్లి నరేష్, బాల్తా వెంకటేష్, లతా రాణి, పోతనవేని రవికుమార్, గిట్ల శ్రీనివాసరెడ్డి, ఎస్.కె అక్బర్, ఎండి అజీజ్ పాల్గొన్నారు.

## అన్నదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆంజనేయులు.

**లోకేశ్వరం, ఫిబ్రవరి 12,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్కు చెందిన సంతోషిని వారి పుట్టినరోజు సందర్భంగా బైంసా ఫుడ్ బ్యాంక్ చైర్మన్ యం.ఆంజనేయులు కు పేదల ఆకలిని తీర్చడానికి 3100 రూపాయలను ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన ఆ డబ్బులతో ఆహార పదార్థాలను వండి వాటిని లోకేశ్వరం మండలంలోని మోహల గ్రామ సరిహద్దుల్లో ఇటుకబట్టీలలో,గోదాములలో పనిచేసే కార్మికులకు వారి పిల్లలకు సుమారుగా 100మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. అంతేకాకుండా మా అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా చాలా గ్రామాలలో ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.